తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
1 మార్చి 2026
పేజీలు - 8






# తూర్పు డాన్‌కు ఎక్సైజ్ శాఖ సలాం?

- మామూళ్ల మత్తులో అధికారులు

**మల్హర్, ఫిబ్రవరి 28(జనం సాక్షి) :** మల్హర్ రావు మండలంలో బెల్టు షాపుల దందా జోరుగా సాగుతోంది. మద్యం వ్యాపారంలోనే ఆరితేరిన తూర్పు డాన్ కనుసన్నల్లోనే ఎక్సైజ్ శాఖ పని చేస్తున్నట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కాటారం సబ్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని మద్యం దుకాణాలు తనే అక్రమంగా హస్తగతం చేసుకుని అడ్డగోలుగా బెల్టు షాపుల దందా సాగిస్తూ అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఐతే మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల తో పాటు కొయ్యుర్ గ్రామంలో ఉన్న మద్యం దుకాణాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వీదికో నాలుగు చొప్పున బెల్టు షాపులు ఏర్పాటు చేసిన మద్యం సిండికేట్ వ్యాపారులు అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పొడుస్తున్నారు. ఈ మద్యం అమ్మకాలు రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 /7 ఏరులై పారుతుంది. గ్రామాల్లో మంచినీరు దొరకని పరిస్థితి నెలకొంది కాని మద్యం మాత్రం గల్లీ గల్లీకి బెల్టు షాపులు దర్శనం ఇస్తున్నాయి. బెల్టు షాపుల్లో మైనర్లకు సైతం మద్యం విక్రయిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి? ప్రభుత్వ మద్యం దుకాణంలో అన్ని బ్రాండ్లు విక్రయించకుండా మద్యం ప్రియులు ఎక్కువగా సేవించే కింగ్ ఫిషర్, ఐబి, ఓసి, రాయల్ స్టాగ్ లాంటి బ్రాండ్లు వైన్స్ లో విక్రయించకుండా బెల్టు షాపులకు మాత్రమే విక్రయిస్తు వాటినే ఇష్టపడి సేవించే వారు బెల్టు షాపులను ఆశ్రయించేలా చేసి ఒక్కో క్వాటర్, బీరు పై అదనంగా రూ 40 నుండి 60 వరకు బాదుతూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు

మిగతా 11లో..

## క్రషర్ బ్లాస్టింగ్‌లతో బెంబేలు

- భయం గుప్పిట్లో ప్రగతి సింగారం
- అనుమతులు ఉన్నాయని ఇష్టం వచ్చినట్లు బ్లాస్టింగ్‌లు

వార్త మెయిన్ 7లో

# మోడల్ రాకెట్ ప్రయోగం వరంగల్‌కు గర్వకారణం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** హనుమకొండ భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచింగ్ ప్రోగ్రాం నిర్వహించడం వరంగల్ కు గర్వకారణమని, జిల్లాకు ఎంతో ఖ్యాతిని తీసుకొచ్చిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఖగోళ శాస్త్రం, అంతరిక్ష ఆవిష్కరణలు, ఏటిడిఆర్ఎల్ రూపొందించిన రుద్రమ రాకెట్ ప్రయోగం తదితర అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రసంగించారు. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచ్ కార్యక్రమం నిర్వహించడం వరంగల్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా, విజ్ఞానం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమానికి వరంగల్ మిగతా 11లో..

# పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**శాయంపేట , ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మి -షాది ముబారక్ చెక్కులను పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు 23,02,668 విలువ గల రూపాయల చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మిగతా 11లో..



# కేసుల్లో దర్యాప్తు పకడ్బందీగా ఉండాలి

- విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు
- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** కేసుల్లో దర్యాప్తు పకడ్బందీగా ఉండాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హెచ్చరించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎగ్ కార్డుల పంపిణీ

- రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి వినీత్ రావు



**పర్వతగిరి ఫిబ్రవరి28 (జనం సాక్షి) :** పర్వతగిరి వర్ధన్నపేట నియోజకవర్గం లో స్వయం ఉపాధి కోసం చూసే వారికి ఆసరాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట నియోజకవర్గానికి ఎగ్ కార్ట్ లు కావాలని నెక్ చైర్పర్సన్ అనురాధ దేశాయ్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి పంపారు. వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలానికి సుమారు 35 ఎగ్ కార్టులను హోర్వాలు అయినా వారికీ పంపిణీ చేయటం జరుగుతుందని, అడగగానే ఎగ్ కార్ట్ లు ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి వినీత్ రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ప్రతీ రోజు పోషక విలువలు ఉన్న కోడిగుడ్డు తిని ఆరోగ్యంగా ఉండాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ యస్ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు పిఎసియస్ మాజీ చైర్మన్ మోటా పోతుల మనోజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు మాజీ మండల అధ్యక్షులు ఏడుదోడ్ల జీతెందర్ రెడ్డి, మాజీ ఎంపిపి రజీత కుమారస్వామి లతో పాటు తదితరులు ఉన్నారు

## వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**కాళేశ్వరం , మార్చి 01 , ( జనం సాక్షి ).** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన సోహన్ అకాడమీ వారు హైదరాబాద్ లోని మినీ శిల్పారామం హాల్లో రోబోటిక్స్ అండ్ అకాడమిక్స్ పేరిట వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించి ప్రాజెక్టుల రూపకల్పనలో శిక్షణ ఇచ్చి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ ప్రదర్శనలో కాళేశ్వరం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల నుండి 9వ తరగతి విద్యార్థినులు మాడుగుల వరేణ్య సుమహిత , మహ్మద్ సనా లు స్పేస్ స్టేషన్ ప్రాజెక్టును ప్రదర్శించారు. వీరికి ఉపాధ్యాయుడు దొనికల రాజేందర్ మార్గదర్శకత్వం అందించారు. ఈ అవకాశాన్ని కల్పించిన సోహమ్ అకాడమీ హైదరాబాద్ వారికి, శిక్షణనిచ్చిన వాలంటీర్లకు మరియు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం

### మండల విద్యాశాఖ అధికారి రవికుమార్



**గూడూరు,ఫిబ్రవరి28(జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమాని మండల విద్యాశాఖ అధికారి జె.రవికుమార్ అన్నారు. శనివారం గూడూరు మండలం అయోధ్యపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ. సావిత్రి పదవి విరమణ సందర్భంగా ఇంచార్జి ఉపాధ్యాయులు ఈసాల లక్ష్మయ్య అధ్యక్ష తన సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము అప్డేట్ చేసుకోవాలని,తప్పనిసరిగా ప్రభుత్వ సూచనల మేరకు ప్రజల ఆకాంక్షల మేరకు వృత్తిని నిబద్ధతతో పనిచేయాలని,తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని, సమయపాలన పాటించి విద్యార్థులను క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సావిత్రి వృత్తి పట్ల అంకిత భావాన్ని,సామాజిక సేవ స్ఫూర్తిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు సోనాబోయిన రవిచంద్ర, రమేష్,దూప్ సింగ్, ఆదినారాయణ,మల్లయ్య పిఎస్ హెచ్ఎంలు నమ్మల్వార్,విజయ,నిర్మల, రాజు,ఉపాధ్యాయులు షాహిద్ అలీ,బిక్షపతి, యాకయ్య,కుమార్,జ్యోతి మంజుల సఫియా బేగం, రమాదేవి,రాణి జ్యోతి, సీఆర్పీలు,ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘనంగా సన్మానం




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను శనివారం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, భీమనాదుని సత్యనారాయణల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భూపాలపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద, వీధి కుక్కల సమస్య, డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి వంటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోనె భాస్కర్, భాగవతం బిక్షపతి, షేర్ కుమార్, పాసిగంటి శ్రీనివాస్, కుసుమ రాజయ్య, పినుమళ్ళ రమేష్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ అంతకులను కఠినంగా శిక్షించాలి

- కుమ్మర మల్లన్న జాతర లో పసికందు మృతికి కారకులకు శిక్షించాలని నిరసన ర్యాలీ
- కుల సంఘాలు మహిళా సంఘాలు ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు



**ఆత్మకూర్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** కుమ్మర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చావుకు కారకులైన అగ్రవర్ణ అంతకులను కఠినంగా శిక్షించాలని కుల సంఘాలు మహిళా సంఘాలు ప్రజాప్రతినిధులు నాయకులు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేశారు. శనివారం సాయంత్రం ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో కుల సంఘాలు మహిళా సంఘాలు యువజన సంఘాలు ప్రజాప్రతినిధులు నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి చిన్నారి హత్యకు కారకులైన అగ్రవర్ణ రెడ్ల కులస్తులను ఎందుకు ప్రభుత్వం కఠినంగా శిక్షించడం లేదని.... ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే అరెస్టు చేయాలి.. లేదంటే అగ్రవర్ణాలకు ఎస్సీ ఎస్టీ బీసీలు గుణపాఠం చెబుతారంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు అనంతరం చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని నీరుకుళ్ళ సెంటర్లో నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ఓట్లతో అందలమెక్కిన అగ్రవర్ణ నేతలు బీసీలపై దాడులు జరుగుతున్న కూడా పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. అదే అగ్రవర్ణ కులస్తుల పసికందుకు ఇలా జరుగుతే ముఖ్యమంత్రి వెంటనే స్పందించేవారు అని సర్పంచ్ అన్నారు. అదే బీసీ బిడ్డ కాబట్టి అంతకులు అగ్రవర్ణ రెడ్లు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం లేదని పార్టీలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఏకం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. ముఖ్యమంత్రి స్థానంలో బీసీ బిడ్డ ఉంటే వెంటనే స్పందించే వారని సర్పంచి నీరజా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సర్పంచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోలీసులు సైతం సంఘటనపై స్పందించకపోవడం బాధాకరమైన విషయమని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ఈ ఘటనపై స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి చేసిన అంతకులను కఠినంగా శిక్ష పడే వరకు వదిలిపెట్టేది అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్, పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాజమౌళి, మాజీ సర్పంచ్ వర్షం బలరాం, రజక సంఘం నాయకులు దురిశెట్టి రాంబాబు, శ్రావణ్, మాల మహానాడు నాయకులు పశువుల లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు, టిఆర్ఎస్ విద్య విద్యార్థి విభాగం జిల్లా నాయకులు వర్షం మధుకర్, దుండి కుమార్ స్వామి పొనుగోటి సత్యనారాయణ, తో పాటు యువజన సంఘాలు కుల సంఘాలు మహిళా సంఘాలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాను ఆదర్శనీయంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లాను ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ నిర్దేశించిన విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, పశు సంవర్ధక వంటి ఐదు అంశాలలో జిల్లాలో నూరు శాతం ప్రగతి సాధించేలా కార్యాచరణ రూపొందించి ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సూచికలో స్థిరమైన పురోగతి సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను నిర్ణయించి, నిరంతర సమీక్షల ద్వారా ఫలితాలను సాధించాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయం పెంపొందించి, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం అమలు, సమీక్ష, నివేదికల సమర్పణలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంపూర్ణత అభియాన్ ప్రత్యేక అధికారి కృష్ణ కదు, సీపీఓ జవహర్, విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ సంబరాలు




**వర్ధన్నపేట్, ఫిబ్రవరి 28. ( జనం సాక్షి).** వర్ధన్నపేట మండలం మండలం జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులు పోగుల నాగరాజు సమక్షంలో సర్ సివి రామన్ ఎఫెక్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డ్రాయింగ్, మోడల్స్ మేకింగ్, ప్రయోగాలు, సైన్స్ ప్లేజ్, తదితర కార్యక్రమాలు నిర్వహించడం అయినది. జీవశాస్త్రంలో వివిధ రకాల వర్కింగ్ మోడల్స్, బ్లడ్ గ్రూప్ టెస్ట్, సూక్ష్మ దర్శినిప్రయోగాలు, స్పెసిమెన్స్, మరియు డ్రాయింగ్ చార్ట్స్ ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడమైనది. భౌతిక శాస్త్రంలోఅయిర్ సైడ్, ఆమ్లాలు, క్షారము గుర్తించడము, విద్యుత్ మరియు దండాయిస్కాంతము ఉపయోగించి అయస్కాంత క్షేత్రము ఏర్పడడం నునిర్వహించడం అయినదిఇట్టి కార్యక్రమంలో వీక్షించడానికి మండల ప్రజా పరిషత్ ల్యాబర్తి ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందంతో విద్యార్థిని విద్యార్థులు మరియు గాంధీ విద్యా మందిర్ ఉపాధ్యాయ బృందంతో విద్యార్థులు పాల్గొనడం జరిగిందితదనంతరం జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించి వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా అందించడం జరిగింది

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

## నెక్కొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాపాక కిరణ్ కుమార్



**నెక్కొండ, ఫిబ్రవరి 28 (జనం సాక్షి)** నెక్కొండ మండలం కేంద్రంలోని రెడ్యానాయక్ తండ గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం ఉపసర్పంచ్ ఆంగోత్ దర్గి అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ముఖ్యఅతిథిగా నెక్కొండ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాపాక కిరణ్ కుమార్, హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని, ప్రశ్నించి రాజ్యాంగ ఫలాలను పొందాలని, అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను కొనసాగించాలని, మహిళలు,మహిళా సంఘాలు ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొంది సమాజాభివృద్ధికి దోహదపడాలని,గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవాలని, అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కొరకు నిరంతరం పాటుపడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలువాలన్నారు. అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగినది, కులవివృక్షత వ్యతిరేకం, అంటరానితనం నిర్మూలనలో భాగంగా సమానత్వం కొరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది, ఘనంగా సన్మానించడం జరిగినది,ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఆర్ రాజ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా బేగం, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అండ్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మానికాల యాదగిరి, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్, అంగన్వాడి టీచర్ బి అనసూర్య, జిపిఓ గుండేటి కొమ్మాలు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఎండి అఫ్రీన్, వివో ఏ ఆర్ రంజిత్, ఏ ఈ వో రఘుపతి,వార్డ్ నెంబర్లు ఆంగోతు శ్రీను, ఆంగోతు చంద్రు, ఆంగోతు మమత,గ్రామ పంచాయతీ సిబ్బంది ఆంగోతు శ్రీను, ఆంగోతు లింగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చైర్మన్, వైస్ చైర్మన్‌లకు ఘనంగా సన్మానం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)** :భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ లను శనివారం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, భీమనాదుని సత్యనారాయణల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. భూపాలపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న కోతుల బెడద, వీధి కుక్కల సమస్య, డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి వంటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోనె భాస్కర్, భాగవతం బిక్షపతి, షేర్ కుమార్, పాసిగంటి శ్రీనివాస్, కుసుమ రాజయ్య, పినుమళ్ళ రమేష్, మామిడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనాన్ని నిర్మూలించేందుకే పౌరహక్కుల దినోత్సవం



**మహదేవపూర్ :ఫిబ్రవరి 28 (జనంసాక్షి)** .అంటరానితనాని నిర్మూలించేందుకే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం చంద్రుపల్లి గ్రామపంచాయతీలోని నాగేపల్లి గ్రామంలో నాయుబ్ తాసిల్దార్ మొహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. శనివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి గ్రామపంచాయతీలో గలనాగేపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవంలో స్థానిక సర్పంచ్ గుర్సింగంబాపు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈసందర్భంగా మాట్లాడుతూ. అంటరాని తరాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో ప్రతినెల ఒక గ్రామంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నాయబ్ తాసిల్దార్ మాట్లాడుతూ.అదేవిధంగా షెడ్యూల్ తెగలు కులాలపై గ్రామములు ఏదేని అంటరానితనం గాని వివక్షత గాని ఉన్న యెడల వాటిగురించి చర్చించివాటిని నిర్మూలించేందుకు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్సింగంబాపు. ఆర్ ఐ రఘు జూనియర్ అసిస్టెంట్ బాలరాజు గ్రామ పాలన అధికారి రఘుపతి గ్రామ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి సిబ్బంది విద్యుత్ శాఖ అధికారి ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పాఠశాల ప్రగతికి రిటైర్డ్ కమిషనర్ విరాళం



**దస్తూరాబాద్, ఫిబ్రవరి 28? (జనంసాక్షి )**:తమ గ్రామంలో పుట్టి, ఉన్నత పదవులను అధిరోహించినా జన్మభూమిపై మమకారం చాటుకున్నారు హార్టికల్చర్ మరియు సెరికల్చర్ రిటైర్డ్ కమిషనర్ శ్రీ లోక వెంకటరామిరెడ్డి. శనివారం రేవోజిపేట గ్రామానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు.పాఠశాల సందర్శన – ఆర్థిక సహాయం:పాఠశాల కమిటీ ఆహ్వానం మేరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన విద్యార్థుల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చేందుకు విద్యా వాలంటీర్ల నియామకం, మరియు విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పన కోసం లక్ష రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు.విద్యార్థులకు దిశానిర్దేశం:ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి విద్యార్థులతో ముచ్చటిస్తూ.. "జీవితంలో ఎంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నా అది కేవలం విద్యతోనే సాధ్యం" అని స్పష్టం చేశారు. అనంతరం గతంలో మొదటి ర్యాంకు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు బొకేలు అందించి, శాలువాలతో సన్మానించి వారిని ప్రోత్సహించారు.ఉపాధ్యాయులకు అభినందనల ః పాఠశాలలో నాణ్యమైన బోధన అందిస్తున్నఉపాధ్యాయ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను గుర్తించి ఉపాధ్యాయులను కూడా సన్మానించారు.సర్పంచ్ మరియు గ్రామస్తుల హర్షంగ్రామ సర్పంచ్ మహేష్, ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు మాట్లాడుతూ.. ఉన్నత స్థాయి అధికారిగా పదవీ విరమణ పొందినా, తన స్వగ్రామ పాఠశాల అభివృద్ధి కోసం ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. రేవోజిపేట గ్రామ ప్రగతికి ఆయన సేవలు మరువలేనివని గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామానికి ఎన్నో సేవలు అందించారని అలాగే మరెన్నో సహాయ సహకారాలు గ్రామానికి అందించాలని గ్రామ సర్పంచ్ మహేష్ మరియు గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగాధర్, హెచ్ఎం మహేష్ ఉపాధ్యాయులు వెంకట్ నారాయణ, శోభన్,రవీందర్ మహేష్, మంజుల. వీవీలు. గ్రామ నాయకులు శరత్ రెడ్డి గంగన్న, గోపి, మహేష్,సుధాకర్, గట్టు రాము తదితరులు విద్యార్థిని తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ చైతన్యం అవసరం:నల్ల ఇంద్రకరణ్ రెడ్డి

**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి28,(జనంసాక్షి)** నిర్మల్ పట్టణంలోని విజయ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల చైర్మన్ నల్ల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ, 1928 ఫిబ్రవరి 28న సివి రామన్ రామన్ ప్రభావం ను కనుగొని, 1930లో నోబెల్ బహుమతి అందుకున్నారని పేర్కొన్నారు. ఆయన విజయం భారతదేశానికి అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిందని తెలిపారు.పాఠశాల పూర్వ విద్యార్థులు డా. ఎల్. సాయి కృష్ణ డా. పి. రాజశ్రీ తమ అనుభవాలను పంచుకుంటూ, క్రమశిక్షణతో చదివి లక్ష్యాలను సాధించవచ్చని చెప్పారు. విజయ అంటే విక్టరీ అని, యాజమాన్యం, ఉపాధ్యాయుల ప్రోత్సాహమే తమ విజయానికి కారణమని తెలిపారు. మంజులాపూర్ కౌన్సిలర్లు అయిండ్ల విజయలక్ష్మి, చెనిగారపు నరేష్ విశిష్ట అతిథులుగా పాల్గొని, ఈ పాఠశాల వల్లే తమ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. కార్యక్రమంలో అతిథులను యాజమాన్యం ఘనంగా సన్మానించింది.ఈ వేడుకలో పాఠశాల ప్రతినిధులు అయ్యన్నగారి భూమయ్య, అడెపు సుధాకర్, ఉమారాణి, విజయ లక్ష్మి, కరస్పాండెంట్ ఎం,నాగభూషణం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## హంస వాహినిలో ఆవరణలో విజ్ఞాన ఆనందోత్సవం

**బాసర ఫిబ్రవరి 28( జనం సాక్షి)** మండల కేంద్రమైన బాసరలోని హంసవాయిని పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా శనివారం విజ్ఞాన ఆనందోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓంకార్ దేశాయ్ సైన్స్ పితామహుడు సివి రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సివి రామన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. మనం చేసే ప్రతి పనిలో సైన్స్ ముడి పడి ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ స్పేర్‌లను తిలకించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు

## విద్యార్థులే ఉపాధ్యాయులుగా అయినవేల



**నెక్కొండ, ఫిబ్రవరి 28 ( జనం సాక్షి )**నెక్కొండ మండలం కేంద్రంలోని నెక్కొండ ప్రాథమిక పాఠశాల యందు స్వయం పరిపాలన దినోత్సవంను శనివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి . జాన్ నాయక్, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖధికారి రవికుమార్, మాట్లాడుతూ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వల్ల విద్యార్థులలో స్వయం క్రమశిక్షణ, స్వయం సామర్థ్యంలు, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందని ఆయన అన్నారు. తర్వాత నెక్కొండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీదేవి, మాట్లాడుతూ చిరుప్రాయం నుండే విద్యార్థులలో ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెరుగుతుందని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండే ఇబ్బందులు స్వీయ అనుభవం ద్వారా విద్యార్థులు తెలుసుకుంటారని ఆమె అన్నారు . తదనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల హెడ్మాస్టర్ జాన్ నాయక్, మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్య అభ్యసిస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తూ ఉపాధ్యాయ వృత్తికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి చైర్మన్ వినోద, మరియు డి ఈ ఓ గా హర్షకుమార్, ఎం ఇ ఓ గా స్వాతి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా సారిక, హెడ్ మాస్టర్ గా వెన్నల, ఉపాధ్యాయులుగా సన,శ్రీనిక, మౌనిక,శ్రావణి, లోహిత్, హనీ, తన్మయి,అద్విక్ అంశు,పి ఈ టీ లుగా సాత్విక్, అరుణ్ కుమార్, అర్జున్, విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్ రెడ్డి , బద్రు మరియు రాజేందర్ పాల్గొన్నారు.

# తండాలో వీధి లైట్ల ఏర్పాటు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్య తండాలో శనివారం గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు మూడు రమేష్ నాయక్ శనివారం వీధి లైట్లను వేయించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈర్య తండలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తండాలో అంధకారం లేకుండా వీధిలైట్లను ఏర్పాటు చేయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు గుగులోతు పీరమ్మ, ధర్మ సోత్ శ్రీను, గ్రామపంచాయతీ సిబ్బంది భూక్య లింగ నాయక్, మంగ సాంబయ్య, కిట్టు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షరలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



**ముథోల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ అక్షర పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శిం చారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ సర్ సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన సందర్భంగా అదే రోజును భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు వివరించారు. ఆయన పరిశోధనకు 1930లో నోబెల బహుమతి కూడా వచ్చిందన్నారు. తమ పాఠశాల విద్యార్థులు కూడా అంతటి ప్రతిభా పాటవాలతో విజ్ఞానాన్ని ఆభర ణంగా ధరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు తోడ్పాటు అందించిన తల్లిదండ్రుల కు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, అకాడమిక్ ఇంచార్జ్ మధు షిండే, ఉపా ధ్యాయులు మహేందర్, సంతోష్, మహేందర్, ఉపాధ్యాయునిలు స్రవంతి, శివచరణ, ఫర్హాద్ బేగం, మమత, అస్మ, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## అరవింద పబ్లిక్ స్కూల్‌లో

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** నగరంలోని 42వ డివిజన్ రంగశా యిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో సైన్స్ ఉపాధ్యాయురాలు ఎం రమ్య ఆధ్వర్యంలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం మన దేశ శాస్త్రవేత్తల ప్రతిభను స్మరించుకునే ఒక గొప్ప రోజు అని, శాస్త్రం మన జీవన విధానాన్ని మెరుగుపరచే శక్తి అని అన్నారు. భారత శాస్త్రవేత్త సివి రామన్ 1928లో రామన్ ప్రభావం (రామన్ ఎఫెక్ట్) ను కనుగొన్నారు. ఈ గొప్ప ఆవిష్కరణకు ఆయనకు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. విద్యా ర్థుల్లో శాస్త్రం పై ఆసక్తి పెంపొందించడం, శాస్త్రవేత్తల కృషిని గుర్తించడం, శాస్త్ర సాంకేతిక రంగంలో అవగాహన పెంచడం, సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కోసం పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలు నిర్వహిం చడం జరిగిందని అన్నారు. చక్కటి ఎగ్జిబిట్స్ తయారు చేసిన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు వరుస క్రమంలో వచ్చి ఎగ్జిబిట్స్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు రాళ్లు కె అశ్విని, ఎ నర్మద, కె దివ్యశ్రీ, అఫ్రీన్, ఎ సుష్మిత, కె గౌతమి, జి లీనా శ్రీ, జి బాల ప్రభ, పి స్రవంతి, పి సుప్రియ, కె కస్తూరి, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండలంలోని ఉప్ప రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా శాస్త్ర విజ్ఞానంతో నిండిపోయి పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసం గా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించగా సైన్స్ ఉపాధ్యాయులు రాగి శశిధర్, పిన్నింటి బాలాజీ రావు, గజవెల్లి సుందర్ నేతృత్వంలో వివిధ రకాల శాస్త్రీయ పోటీలు, ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా తత్వం పెంపొందించడమే లక్ష్యంగా ఈ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సైన్స్ పరికరాలు, నమూనాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యుత్, నీటి శుద్ధి, వివిధ రకాల అవయవాల మోడల్స్, పర్యావరణ పరిరక్షణ, కాంతి, అయస్కాంతం వంటి అంశాలపై రూపొందించిన నమూనాలను విద్యార్థులు వివరిం చారు. తమ ఆలోచనలను ఆచరణలో చూపుతూ శాస్త్రీయ అవగాహనను చాటుకున్నారు. ఈ ప్రదర్శనను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యత, శాస్త్రవేత్తల సేవలు, నిత్యజీవితంలో శాస్త్రం పాత్ర వంటి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహి ంచారు. విద్యార్థులు శాస్త్రం మానవ జీవితాన్ని ఎలా మారుస్తుందో, దేశ అభివృద్ధిలో శాస్త్ర విజ్ఞానం ఎంత కీలకమో వివరించారు. స్పష్టమైన ఆలోచనలు, చక్కటి భాషా శైలి ఉన్న వ్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాస్త్రీయ భావాలను చిత్రాల రూపంలో వ్యక్తపరిచే డ్రాయింగ్ పోటీలో విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శించారు. సౌర వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ, శక్తి వనరులు వంటి అంశాలు చిత్రాల ద్వారా ఆకట్టుకున్నాయి. అలాగే రంగోలి పోటీల్లో శాస్త్రీయ చిహ్నాలు, ప్రకృతి పరిరక్షణ సందేశాలతో విద్యార్థులు అందమైన రూపకల్పనలు చేశారు. ఈ పోటీలు పాఠశాల ప్రాంగణానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. సైన్స్ క్విజ్ పోటీలో విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ విజ్ఞానాన్ని పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్ధార్థలో ఘనంగా సైన్స్ డే వేడుకలు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో జాతీయ సైన్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డి, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డిలు సివి రామన్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక రంగంలో రాణించాలన్నారు. ప్రతి విద్యార్థి నూతన టెక్నాలజీ రూపకర్పన కోసం ప్రయత్నం చేయాలన్నారు. మెదడుకు పదును పెట్టే విధంగా ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆలపించిన పాటలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, కానిస్టేబుల్ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు దామెర గణేష్, వల్ల వేణు, బొజ్జ విజయ్, వైనాల రాజు, నామాల సృజన, మేడి రమేష్, చేరాలు, కిషన్, ఝాన్సీ, రోజా రాణి, స్వప్న, పద్మ, జ్యోతి, దివ్య జ్యోతి, శ్రీను, నవీన్, బద్రు, కళ్యాణ్, వెంకటేశ్వర్లు, పీఈటీలు రాజు, రమేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కివి స్కూల్లో సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్

**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** సైన్స్ అండ్ కల్చర్ ఎగ్జిబిషన్ సైన్స్ డే ని పురస్కరిం చుకొని అండర్ రైల్వే ప్రాంతంలో గల కివి పాఠశాల యందు సైన్స్ అండ్ కల్చరల్ ఎగ్జిబిషన్ ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి ప్రారం భించారు. విద్యార్థిని విద్యార్థులు తయారు చేసినటువంటి 230 సైన్స్ ఎగ్జిబిటులను తిలకించారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ద్వాదశ జ్యోతిర్లింగాలు నవదుర్గలను కూడా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కూడా ప్రతిబింబించేలా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శి ంచారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసి రజిని అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు , వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా సైన్స్ డే వేడుకలు

## ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు



**నడికూడ, (జనంసాక్షి):** నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోనీ ప్రభుత్వ పాఠశాల లో జాతీయ సైన్స్ డే వేడుకలను శనివారం రోజున ప్రధానోపాధ్యాయుడు కందుకూరి శ్రీని వాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఒకటవ తరగతి చిన్నారులతో రూపొం దించిన ఎగ్జిబిట్స్‌ను విద్యార్థులే ధైర్యంగా వివరిస్తుం డటం అతిథులను ఆకట్టుకున్నాయి. నినో ప్లాస్టిక్ ఎగ్జిబిట్ ద్వారా గ్రామాన్ని ప్లాస్టిక్ కవ ర్లు వాడని గ్రామంగా మార్చాలని ఇచ్చిన పిలుపు అందరినీ ఆలోచిం పజేసింది. నిపర్యావరణాన్ని నాశనం చేసే జీవిని చూడాలను కుంటు న్నారా. అనే సందేశంతో ఏర్పాటు చేసిన మిర్రర్ ఎగ్జిబిట్ ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచి పర్యావరణ పరిరక్షణపై స్పష్టమైన అవగాహన కల్పించింది .గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, యువత, తల్లిదండ్రులు కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి శాస్త్రీ య కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు పావని, సత్యపాల్ విశేషంగా కృషి చేయగా, కందుకూరి శ్రీనివాస్ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ బాధ్యత, సామాజిక చైతన్యం పెంపొం దించాలనే ఉద్దేశం తో ఇచ్చిన సందేశం అందరికీ స్ఫూర్తినిచ్చింది. ఈ వేడుకలు చిన్నారుల్లో జిజ్ఞాసను, గ్రామంలో శాస్త్రీయ ఆలోచనను, సమాజంలో బాధ్యతాయు తమైన ప్రేరేపించిన స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిలిచాయి.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**దస్తురాబాద్, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నా మని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోట సాయికృష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించామని తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్ర విజ్ఞానంను తెలుసుకుంటూ నూతన ఆవిష్కరనలు చేయాలని, సాంకేతికతను మరింత అభివృద్ధి పరిచి దేశానికి అంకితం ఇవ్వాలని కోరారు. ఈ సం దర్భంగా పిల్లలకు సి.వి. రామన్ గారు కనుగొన్న లిరామన్ ఎఫెక్ట్‌లి లో చెప్పబడిన కాంతి పరిక్షేపనం ప్రయోగంను చేసి చూపించారు. అనంతరం పాఠశాలలో ఉన్న వివిధ పరికరాలను విద్యార్థులు ఏ విధం గా ఉపయోగించాలో ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయునిలు , తల్లితండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

- పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించిన సర్పంచులు మైదం రాకేష్- హారతి, లావుడ్య తిరుపతి-మమత దంపతులు
- మొక్కులు చెల్లించుకున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామ శివారులోని గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి-ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్-హారతి, కాల్ నాయక్ తండ గ్రామ సర్పంచ్ లావుడ్య తిరుపతి-మమత దంపతులు స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలను వందల మంది భక్తులతో కలిసి ఊరేగింపుగా డీజే పాటలతో తీసుకువచ్చి స్వామి వారికి సమర్పించారు. బోనాలతో హేమంత్, నితిన్ స్వాములు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు కసిహౌజ్జల శివకృష్ణచార్యులుతో పాటు గ్రామ అర్చకులు సునీల్ చారి, కౌశిక్ శాస్త్రి వేదమంత్రాలతో నడుమ కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణ వేడుకలను భక్తులు తిలకించడానికి ఎల్ఈడి స్క్రీనర్ ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, బొంత శ్రీనివాస్, గ్రామ మాజీ ఎంపీటీసీ ఆవుల రాములు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో దోమల మందు ఫాగింగ్



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మొగిలి, ఉప సర్పంచ్ మంతుర్తి అన్వేష్ లు దోమల మందును ఫాగింగ్ చేయించారు. శుక్రవారం రాత్రి గ్రామ పంచాయతీ సిబ్బందితో ద్విచక్ర వాహనంపై దోమల మందు మిషన్ తో గ్రామంలోని వీధులలో ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా కళాశాలను సందర్శించిన తనిఖీ బృందం

## విద్యార్థుల రికార్డుల పరిశీలన



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని చెన్నారావుపేట కస్తూర్బా కళాశాలను వరంగల్ జిల్లా ప్యానెల్ ఇన్స్పెక్షన్ నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి టీం 2 బృందం సభ్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులలో ఉపాధ్యాయినిల బోధనను పరిశీలించారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల పట్ల ఉపాధ్యాయునీలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు. లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్, కంటిన్యూ కాంప్రహెన్సివ్ ప్రోగ్రామ్ అమలు తీరును రోజువారి రిజిస్టర్లు, వివిధ రకాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బృందంలో ఆనంద మోహన్ రావు, టి.శ్రీనివాస రావు, రామసంతోష్, భాస్కర్, మంద రాజు, చక్రవర్తుల నాగార్జున రావు, చిట్టిబోతుల సంపత్, కళాశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, కళాశాల పిజి సిర్టీలు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# మార్చి 3న కాళేశ్వర ఆలయం మూసివేత



**కాళేశ్వరం ,ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మార్చి 3 మంగళవారం రోజున కేతుగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా భూపాలపల్లి జిల్లా లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం ను ఉదయం 6:30 నుండి మార్చ్ 4 బుధవారం 6 గంటల వరకు మూసి వేయడం జరుగుతుందని ఆలయ ఈవో మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ 3 న నిత్య పూజల అనంతరం 6:30 గంటలకు దేవాలయ ద్వార బంధనం చేసి తిరిగి మార్చి 4 బుధవారం రోజున సంప్రోక్షణాది పూజా కార్యక్రమముల అనం తరం ఉదయం 7 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించబడును అని ఆయన తెలిపారు. అలాగే మార్చి 2న శ్రీ శుభానంద ముక్తేశ్వర స్వామివారలకు 16 రోజుల పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మహాశి వ రాత్రి సోమవారం రోజుకి 16 రోజులు అవుతున్న సందర్భంగా 16 రోజుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిం చబడునని ఉదయం 10:30 గంటలకు ప్రధాన ఉత్సవ మూర్తులకు కళ్యాణం కార్యక్రమం నిర్వహించబడును ఈఓ మహేష్ తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

## విస్డం పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్



**పర్వతగిరి (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విద్యార్థినీ విద్యార్థుల ఎగ్జిబిట్స్ , సాంస్కృతిక కార్యక్రమాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. విద్యార్థులు తాము రూపొందించిన శాస్త్రీయ ప్రదర్శనలను ప్రదర్శించి వారి సృజనాత్మకతను చూపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవేందర్, డైరెక్టర్స్ సుధాకర్, శ్రీనివాస్ లతో కలిసి సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవితంలో ఒక భాగమని, మానవ నాగరికత అభివృద్ధి చెందడానికి శాస్త్రీయ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడిందని రాబోయే కాలంలో అసాధ్యాలను సుసాధ్యాలు చేస్తుందని, సైన్స్ లేని ప్రపంచాన్ని మనము ఊహించలేము అన్నారు. విద్యార్థులు తమ ఆలోచన శక్తిని, సృజనాత్మకతను జోడించి భవిష్యత్తులో భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా అభివృద్ధి చెందాలని, చంద్రశేఖర వెంకట రామన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలలో మరియు క్విజ్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు ఇంద్రజ, సునీత,పూజిత,సుమలత, శ్రీలేఖ,స్వాతి, మౌనిక,మానస, స్వస్తిక,కస్తూరి,ధరణి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో

# జాతీయ సైన్స్ దినోత్సవం



**మహాదేవపూర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహాదేవపూర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాన్ని సైన్స్ విభాగం కన్వీనర్ వేముల రమేష్. ఫిజికల్ సైన్స్ అధ్యాపకులు చిప్ప రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ. విద్యార్థులుప్రతి విషయాన్ని పరిశీలనాత్మకంగా ఒక్క నియమని బద్ధతతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి. మూఢనమ్మకాలను దూరం చేసి ,సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు కనుగొనాలి అదేవి ధంగా నూతన సాంకేతి కతను నేర్చుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగిం చాలి. పర్యావరణ సమస్యలపై అవగాహన పెంచి, శాస్త్రీయ పరిష్కారాల ద్వారా స్థిరమైన అభివృద్ధికి కృషి చేయాలని అలాగే మహానుభావుల కృషిని తెలుసుకొని పట్టుదల, క్రమశిక్షణ, పరిశోధనా సక్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**గంగారం ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగారం మండలంలోని ఏ హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు గంగారం మండల స్థానిక పంచాయతీ కార్యదర్శి రాములు నాయక్ నోట్ బుక్ లో పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ జజ్జరి రాము మాట్లాడుతూ సైన్స్ కు మన జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని, ఈరోజు మనం అనుభవిస్తున్న అన్ని రకాల సౌలభ్యాలు, సౌకర్యాలు సైన్స్ వల్లనేనని,అందుకు కృషిచేసిన శాస్త్రవేత్తలకు మనం రుణపడి ఉన్నామని, విద్యార్థులు మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు శాస్త్రీయ అవగాహన కలిగి ఉన్నప్పుడే,సమాజంలోని మూఢత్వాన్ని తొలగించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్లు గుంట రామారావు, సంధ్యసందీప్, విజయ్ కాంత్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** హనుమకొండ ఆర్ట్స్ కళాశాలలోలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృక్పథం, విద్యార్థుల్లో విజ్ఞాన చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంకర జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విజ్ఞానం సమాజ ప్రగతికి పునాది అని, శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి ఆలోచనా విధానంలో స్థిరపడాలని ఆమె సూచించారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త రామన్ ప్రభావాన్ని ప్రకటించిన రోజును స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. శాస్త్రం కేవలం పాఠ్యాంశంగా కాక, జీవన విధానంగా మారాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు.వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. డాక్టర్ అంజన్న రావు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధించిన పురోగతిని వివరించారు. డాక్టర్ ఆశీర్వాదం శాస్త్రీయ ప్రయోగాలు, ఆవిష్కరణలు యువతలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట మైనారిటీ పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాంబ



**వర్ధన్నపేట, (జనంసాక్షి):** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేటలోని మైనారిటీ బాయ్స్ఉ1 పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ నిర్మలా గీతాంబ ముఖ్య అతిథిగా విచ్చే శారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విజ్ఞాన ప్రాజెక్టులను అతిథులు ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను, ప్రతి భను న్యాయమూర్తి అభినందించారు. శాస్త్ర సాం కేతిక రంగాలపై ఆసక్తిని పెంపొం దించు కొని, సరికొత్త ఆలోచనలతో దేశాభివృద్ధిలో భాగ స్వా ములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**రాజ్యాంగంపై అవగాహన - వ్యసనాలపై హెచ్చరిక**

ప్రధాన అతిథి నిర్మలా గీతాంబ విద్యార్థులతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను, ప్రాథమికను సులభశైలిలో వివరించారు.

**బాధ్యతాయుత పౌరులు :** ప్రతి విద్యార్థి తన హక్కులతో పాటు కర్తవ్యాలను తెలుసుకొని బాధ్యతాయుత పౌరుడిగా ఎదగాలని సూచించారు.

**వ్యసనాలకు దూరం:** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని హెచ్చరించారు. సరదాగా మొదలయ్యే డ్రగ్స్, మద్యం అలవాట్లు జీవితాలను నాశనం చేస్తాయని, ఇవి శారీరక, మానసిక అనారోగ్యంతో పాటు నేర ప్రవృత్తికి దారితీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వినియోగం చట్టరీత్యా నేరమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్, ఎంపీడీఓ రమణ, సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్, సీఐ శ్రీనివాసులు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ.. జాతీయ విజ్ఞాన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోరారు. న్యాయాధికారుల సందర్శన విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, కార్యక్రమ విజయంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషి ఎంతో ఉందని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



**ఖానాపూర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** మండలంలోని మస్కాపూర్ విజేత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా మంచి మార్కులు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, న్యాయవాది వెంకట మహేంద్ర, లక్ష్మి నర్సయ్య, పాఠశాల సిబ్బంది, పోషకులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వారిపై చర్య తీసుకోవాలి



**నడికూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** కులం పేరుతో తనను దూషించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకో వాలని కోరుతూ పీసరి సురేష్ అనే వ్యక్తి పరకాల ఏసీపికి ఫిర్యాదు చేశాడు. బాధితుడు తన ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ పట్టణం కుమార్ పల్లికి చెందిన పీసరి సురేష్ తన అమ్మమ్మ గ్రామమైన నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలోనీ తన సొంత వ్యవసాయ భూమితో పాటు పది ఎకరాల వ్యవసాయ భూమిని కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు. తన సొంత భూమి నుండి కమలాపూర్ మండలం గోపాల్పూర్ సమీప గుంటూరు పల్లి గ్రామానికి చెందిన గంగసాని శివారెడ్డి అక్రమంగా తన భూమిలో మొరం పోసి అతని పొలానికి దారి వేశారని తెలిపాడు. అదేంటని శివారెడ్డి ని ప్రశ్నించగా అతనితోపాటు అతని అనుచరులు ఎర్రం ఇంద్రసేనారెడ్డి, సాంబశివుడు లతో కలిసి తన పై దౌర్జన్యం చేసి కులం పేరుతో దూషించాడని తెలిపారు. ట్రాక్టర్ తో తన పొలాన్ని ధ్వంసం చేశారని, మళ్లీ ప్రశ్నిస్తే అదే భూమిలో పాతి పెడతామంటూ నానా బూతులు తిట్టారని తెలిపారు. వ్యవసాయ పనుల కోసం వచ్చే కూలీలను సైతం బెదిరిస్తున్నారని, మీ ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు సైతం పెట్టుకోండి అని దౌర్జన్యం చేస్తున్నారని అన్నాడు.సంవత్సరాల నుండి తనను కులం పేరుతో దూషించి వేధి స్తున్నారని, వారి చేతిలో తన భూమి ఆక్రమణకు గురికాకుండా చూడాలని, వారి నుండి తనకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించి, తక్షణమే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు తన ఫిర్యాదులో పోలీసులను వేడుకున్నాడు.

# మృతుడి కుటుంబానికి సహాయం



**పాలకుర్తి. ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పట్టణ కేంద్రానికి చెందిన ముషిగుంపుల మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా, శనివారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చిదురాల శ్రీనివాస్ (గడ్డం) కు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పేదవారికి సహాయం చేయాలనే దాతృత్వం ఉన్నవారు ట్రస్ట్ కు సహకరించాలని ట్రస్ట్ బాధ్యులు కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మరిపెడ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జిల్లా వ్యాప్తంగా ఈనెల 25 తేదీ నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని కలెక్టర్ శనివారం మహబూబా బాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా పరిశీలించారు, పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు, పరీక్షలకు హా జరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌక ర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగు నీరు అందించాలని సూచించారు, సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమ నిస్తూ ఉండాలన్నారు, జిల్లాలో (18) పరీక్ష కేంద్రాల ద్వారా మొదటి సంవ త్సరం 4158, రెండవ సంవత్సరం 4129, మొత్తం 8287 విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,ఈ రోజు (3822) మంది పరీక్షలకు హాజరు కాగా, (65) మంది గైజరయ్యారు, ఇప్పటికే పరీక్షల నిర్వహణపై ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ, సమావేశాలు నిర్వహించి పకడ్బందీగా ఏర్పాట్లు చేసామని, ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిడెంట్స్,డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టి ంగ్ స్క్వాడ్స్, ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష జరిగే సమయాలలో పోలీ స్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తి స్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెం ట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్.మదర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# సివి రామన్ సేవలు మరువలేనివి

**సారంగాపూర్, (జనంసాక్షి):** సారంగాపూర్ మండలం ఆడెల్లి గ్రామంలోని లోటస్ అడ్వాన్స్ స్కూల్లో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విష్ జోసెఫ్ మాట్లాడుతూ సివి రామన్ సేవలు మరువలేనివి అని భౌతిక శాస్త్రంలో అతని ప్రయోగాలు రామన్ ఎఫెక్ట్ ప్రయోగాలకు భారతదేశంలోని గాక ప్రపంచవ్యాప్తంగా గొప్ప ప్రశంసలు దక్కాయని తెలియజేశారు. పాఠశాల కొరస్పాండెంట్ గోస్కుల ప్రవీణ్ మాట్లాడుతూ వ్యక్తి దైనందిన జీవితంలో సైన్స్ ప్రముఖ ప్రాత్ర వహిస్తుందని నాటికి నేటికీ సైన్స్ మూలాన ఎన్నో మార్పులు జరిగాయని ఈ మార్పుల వలన అనేక దేశాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలియజేశారు సైన్స్ ఉపాధ్యాయులు కావ్య సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యత మరియు విద్యార్థులు తమ ఆరోగ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు పాటలు నాటికల ద్వారా సైన్స్ దినోత్సవ ప్రాముక్యాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి వినీత సరస్వతి అర్చన మంజుల రమా శిరీష రాము పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అందరికీ ఆరోగ్య రక్ష, ఆరోగ్య తెలంగాణ 100 రోజుల యాక్షన్ ప్లాన్

### జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**మహబూబాబాద్ బ్యూరో, (జనంసాక్షి):** శనివారం కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఆరోగ్య తెలంగాణ 100 రోజుల యాక్షన్ ప్లాన్ గురించి జిల్లాలో ఉన్న రాష్ట్రయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులకు, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ , సిబ్బంది అందరికీ ఆరోగ్య తెలంగాణ 100 రోజుల యాక్షన్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మార్చి 4 నుండి కార్యక్రమం ప్రారంభమవునని 6 సంవత్సరాల - 18 సంవత్సరాల పిల్లలందరికీ, ప్రభుత్వ రెసిడెన్సి స్కూల్, పిల్లలను స్క్రీనింగ్ చేయడం, ముఖ్యంగా స్కూల్ పిల్లలో న్యూట్రిషన్ డెఫిషియన్సి గుర్తించడము, రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించడము, వ్యక్తిగత పరిశుభ్రతను, అవగాహన కల్పించడం, మానసిక రుగ్మతలను గుర్తించడము, ఒత్తిడి నివారణకు యోగా కౌన్సిలింగ్ లాంటివి నిర్వహించడము జరుగునని అన్నారు. ఈ శిబిరంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్ కుమార్,డాక్టర్ ప్రత్యూష, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈ ఓ స్వామి, అనిల్, కవిత, ఆర్ బిఎస్కే టీమ్స్ మరియు డిఇఐసి సిబ్బంది పాల్గొన్నారు.

## సెంట్ మేరీస్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్



**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని సెంట్ మేరీస్ స్కూల్లో శనివారం సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు కూడా హాజరై విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలను పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకత, విజ్ఞాన ప్రతిభను అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని వారు ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పోచయ్య, ఫాదర్ జాక్, ప్రిన్సిపాల్ జిమ్మీ కొరియన్, అధ్యాపకులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో శనివారం విలియన్స్ హెూ సంస్కారణార్థం టైలర్స్ , వర్కర్స్ అసోసియేషన్, మేరు సంఘం ఆధ్వర్యంలో టైలర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కీర్తి రాము, సెక్రెటరీ మాడిశెట్టి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ డే కుట్టు కళకు గౌరవం తెలిపే ప్రత్యేక దినోత్సవం అన్నారు. రోజువారీ జీవితంలో దుస్తులు ఎంత అవసరమో చెప్పనక్కర్లేదు కానీ ఆ దుస్తులు మనకు అందంగా, సౌకర్యంగా తయారయ్యే వెనుక ఉన్న శ్రమను మనం చాలాసార్లు గమనించము. ఆశ్రమకు టైలర్ (దర్జీ) కుట్టు కళను వృత్తిగా చేసుకుంటూ, మన అవసరాలకు తగినట్లుగా దుస్తులను రూపొందించే టైలర్లకు గౌరవం తెలపడానికి జరుపుకునే ప్రత్యేక దినమే టైలర్స్ డే అన్నారు. రెడీమేడ్ దుస్తులు అందుబాటులో ఉన్నప్పటికీ, కస్టమ్ టైలరింగ్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. టైలర్స్ డే అనేది ఈ నైపుణ్యాలన్నిటినీ గౌరవించే రోజు అన్నారు. దర్జీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి, సంక్షేమ పథకాలు అందేలా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దర్జీల హక్కుల సాధనకై అందరు కలిసి కట్టుగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి ముప్పిడి బుచ్చిబాబు, కోశాధికారులు ముప్పిడి మహేందర్, నోముల రాజు, టైలరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నాయకుని మృతి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణం 28వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండీ రఫీ శనివారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. హైదరాబాద్ నుంచి బెల్లంపల్లి వస్తున్న క్రమంలో సిద్ధిపేట సమీపంలో ట్రాలీ ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో రఫీ మరణ వార్త తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రఫీ కుటుంబ సభ్యులకు దుఃఖాన్ని భరించే శక్తి ఇవ్వాలని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## రోడ్లపై నిలిచిన ఇసుక లారీలు

### ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు



**మహదేవపూర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో ఇసుక క్వారీలకు వెళుతున్న లారీలు ప్రధాన రహదారులపై ఇరువైపులా లారీలు నిలిపివేయడంతో ప్రయాణించే వాహనా దారుకు ప్రమాదాలకు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు కోరినారు. ప్రతిరోజు వేల సంఖ్యలో ఇసుక క్వారీలకు లారీలు వెళుతూనే ఉన్నాయి. కానీ అడ్డుఅదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టు జాతీయ ప్రధాన రహదారులపై రోడ్డుకు ఇరువైపులా ఇసుక లారీలు నిలిపి వేయడంతో వచ్చిపోయే వాహనాల ప్రజలకు ఎసమయములో ఏమి జరుగుతుందోనని భయంభ్రతులకుగురి కావడం జరుగుతుంది. ప్రధానంగా అన్నారంలోని ఇసుక క్వారీ కి సంబంధించిన ఆఫ్ స్ట్రీమ్ .డౌన్ స్ట్రీమ్ క్వారీలకు వెళ్లి ఇసుక లారీలు రోడ్డుపై ఇష్టము వచ్చినట్టు నిలిపివేయడంతో వచ్చే పోయే ప్రయాణికులకు గాను గ్రామంలోని రైతులు పంట పొలాలకు బైకులపై రావడానికి కూడా సమయములో ఏమి జరుగుతుందోనని ప్రాణాన్ని అరిచేతులో పెట్టుకొ ని రావడం జరుగుతుందని హయగ్రామాల ప్రజలు బయందోళనకు గురి చెందుతున్నారు. అదేవిధంగా ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఇసుక లారీలను పార్కింగ్ స్థలాలో నిలిపివేయాలని ఇప్పటికైనా రోడ్డు భద్రత అధికారు లు రహదారుల అధికారులు సంబంధిత టీజీఎండిసి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరినారు.

### గ్రామాల అభివృద్ధిలో వార్డ్ మెంబర్ల

## పాత్ర కీలకం: డిపిఓ శ్రీనివాస్



**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్ధిలో వార్డు మెంబర్ల పాత్ర కీలకమని జిల్లా డిపిఓ శ్రీనివాస్ తెలిపారు. శనివారం నిర్మల్ గ్రామీణ మండలం చిట్యాల గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన వార్డు మెంబర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో వార్డు మెంబర్లు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శ్రీనివాస్ గౌడ్.సర్పంచ్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## బాలల న్యాయ మండలిని ప్రారంభించిన జడ్జి




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయస్థానం, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసినటువంటి జువైనల్ జస్టిస్ బోర్డును జిల్లా ప్రధాన జడ్జి రమేష్ బాబు శనివారం ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణంలోని ప్రెస్ క్లబ్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ బోర్డు బాలలకు సంబందించిన న్యాయ పరమైన విషయాలు, కేసులను పరిష్కారం చేస్తుందని ఈ సందర్భంగా జడ్జి తెలిపారు. ఈ మేరకు ములుగు జిల్లా జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్న ను జెజెబి ఇంచార్జి గా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, సంక్షేమ అధికారి మల్లేశ్వరి, న్యాయవాదులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### ముఖ్యఅతిథిగా హాజరైన సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్
### ఆకట్టుకున్న వందలాది సైన్స్ నమూనాలు

**మహబూబాబాద్ బ్యూరో, (జనంసాక్షి):** మహబూబాబాద్ పట్టణంలోని శ్రీకృష్ణ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి జెవిఆర్ హార్టికల్చర్ రీసెర్చ్ స్టేషన్ మల్యాల హెడ్ సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ మదార్ తెలియజేశారు. తదనంతరం ముఖ్యఅతిథి, సైన్సు ఉపాధ్యాయులు కలిసి నమూనాలను పరిశీలించి అత్యుత్తమ నమూనాలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సైంటిస్ట్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చేసిన నమూనాలు తనను ఎంతో ఆకర్షించాయని, క్రమశిక్షణతో నేర్చుకున్న విద్య ఎప్పటికీ వృథా కాబోదని, పెద్ద పెద్ద ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు భౌతిక శాస్త్రం రసాయన శాస్త్రం తోపాటు జీవశాస్త్రానికి సంబంధించిన నమూనాలను 500కు పైగా ప్రదర్శించారు. విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బందిని తెలంగాణ శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తబస్సుమ్, డీన్ నరేష్, సి బ్యాచ్ ఇంచార్జ్ మల్లేశం, పిపిటి, ప్రైమరీ ఇన్చార్జులు షహనాజ్, ప్రవల్లిక, సైన్సు ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, కాశీ విశ్వనాథ్, శ్రీనివాస్, నరేష్, జ్యోతి,శ్రీలత, రవి, వెంకటరమణ, పాల్గొన్నారు.



### టాయిలెట్స్ నిర్మాణానికి

## భూమి పూజ చేసిన సర్పంచ్



**రెబ్బెన, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** రెబ్బెన మండలంలోని నారాయణపూర్ యూపీఎస్ పాఠశాలలో శనివారం మరుగుదొడ్ల నిర్మాణ పనులకు సర్పంచ్ మాదాసు రవీందర్ భూమిపూజ చేసి ప్రారంభించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని మధ్యాహ్న భోజనం చేసి, ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, బీఆర్ఎస్ నాయకులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల ముందు ఉన్న పూలే, పెరియార్, అంబేద్కర్ మహనీయుల విగ్రహాల వద్ద శనివారం పూలే, పెరియార్, అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ దిన దినం సైన్స్ అభివృద్ధి చెందుతు శాస్త్ర, సాంకేతిక రంగంలో ఇతర దేశాలు ప్రగతి సాధిస్తుంటే మన దేశంలో మాత్రం మూఢనమ్మకాలతో వెనుకకు పోతుందని వాపోయారు. చదువు లేని వారికంటే చదువుకున్న వారిలోనే మూఢనమ్మకాలు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నారు. దీనికి కారణం విద్యాలయాల్లో శాస్త్రీయ విద్య లేకపోవడమేనని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనాలు పెరిగే జ్ఞానాన్ని అందించాలని అన్నారు. నిత్య జీవితంలో అనుభవించేది సైన్స్ అని తెలియక పోవడమే అన్నారు. సైన్సు నేర్చుకోవడం కష్టమే కానీ అనువర్తనాల వలెనే మనం సుఖంగా జీవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, కోశాధికారి శ్రీధర్, వర్కింగ్ ప్రసిడెంట్ గోడిసెల స్వామి, ఉపాధ్యక్షులు దుబాసి రవి, కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి ఉండ్రాళ్ళ రవి, ప్రచార కార్యదర్శి రవిరాజు, ప్రచార కార్యదర్శి రసకొండ మంజుల,పాల్గొన్నారు.

## అభ్యాస స్కూల్‌లో అబ్బుర పరిచిన జాతీయ సైన్స్ ఫేర్

**వరంగల్ ఈస్ట్, (జనంసాక్షి):** దివి 28 ఫిబ్రవరి 2026 శనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్చవాన్ని పురస్కరించుకొని స్థానిక గణేష్ నగర్ లోనీ అభ్యాస స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ చేతులమీదుగా సైన్స్ దినోత్సవం ఘనంగా ప్రారంభించ బడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మనిషి జీవన విధానానికి సైన్స్ ఎంతో ప్రాధాన్యత ఉంటుందని అని చెప్పి శాస్త్రవేత్తలు ఎక్కడో ఉండరని పాఠశాల స్తాయి నుండే వెలుగొందారని గొప్ప వ్యక్తులు గొప్ప సలోచనలు చిన్నతనం నుండి అలవర్చుకున్నవారే అని చెప్పారు ప్రిన్సిపాల్ మండల శిరీష మాట్లాడుతూ ఎలాంటి ప్రాజెక్ట్స్ తయారు చేయడం వలన విద్యార్థిలో దాగిఉన్న ప్రతిభ బయట పడి ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపయోగపడుతుందని అని చెప్పారు దాదాపు 250 ప్రాజెక్ట్స్ తయారు చేసిన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ రెహమత్ మేడం అభినందించారు న్యాయ నిర్ణేతలు సంతోష్ సార్ ప్రియాంక మేడం 20 ఉత్తమ ప్రాజెక్ట్స్ ను ఎంపిక చేసి పాఠశాల డైరెక్టర్ శ్రీ మీర్జా అఖిల్ ఉల్లా బెగ్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జి కోల రాము షబ్బీర్ సార్ ప్రణయ్ భారతి సృజన స్వాతి మేడం , గౌరవ. తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## ఫ్యూచర్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం

**ముధోల్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ముధోల్ మండలం ఎడ్ బిడ్ గ్రామం లోని ఫ్యూచర్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించే విధంగా విద్యార్థు లు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థిని విద్యార్థుల్లో సృజనాత్మక, తార్కిక మేధస్సును పెంపొం దించే ఈ ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ , రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతిని తీసుకువచ్చిన సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకు ముందు విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనా ప్రదర్శనశాలను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రాకెట్ నమూనా, ఎలక్ట్రిక్ బెల్, వాల్కనో, విండ్ మిల్, సబ్మెరైన్స్ మొదలైన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, పోషకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**మంచిర్యాల ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ములకల సత్యనారాయణ అనే వ్యక్తి మృతి చెందాడు. శనివారం నాడు మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా లో శ్రీరాంపూర్ నుండి లక్షెట్టిపేట వైపు వెళ్తున్న లారీ అతివేగంగా బైకును ఢీకొనడంతో బైక్ పై ఉన్న సత్యనారాయణ తీవ్ర గాయాలపాలయ్యాడు .లారీ TS19 TA 4929 నెంబర్ గల లారీ అతివేగంగా వచ్చి రాంనగర్ నుండి మందమర్రికి డ్యూటీ కోసం బైక్ పై వెళ్తుండగా లారీ ఢీ కొనడం తో బైకు లారీ కిందికి వెళ్ళింది బైక్ నడుపుతున్న సత్యనారాయణ పై ముందు టైరు ఎక్కడంతో తీవ్ర గాయాలైనవి వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతు డు మందమర్రిలో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహి స్తున్నారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి పట్టణ ఎస్ఐ తిరుపతి విచారణ చేపట్టారు.

## విద్యార్థుల ఉపాధ్యాయులైన వేళ



**పెద్దవంగర (జనంసాక్షి):** ఘనంగా స్వయంపాలన దినోత్సవం వేడుకలు శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం శనివారం నిర్వహించారు పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠ్యాంశాలు బోధించారు. ప్రధానోపాధ్యా యులుగా ఎస్ రాఘవి, డీఈవోగా జి నందకిషోర్, ఎంఈఓగా టి సాయికుమార్, వ్యవహరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాలలో రాణిస్తూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు



**పెద్దవంగర (జనంసాక్షి):** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. తోటి విద్యార్థులందరూ ఆసక్తిగా సైన్సు ఎగ్జిబిట్లను వీక్షించారు.ప్రదర్శన అనం తరం ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థు లు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని శాస్త్ర సాంకేతిక రంగంలో తమ మెదడుకు పదును పెట్టి కొత్త సాంకేతికతను అన్ని రంగాలలో అందించేలా విద్యార్థులు ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమా నికి హాజరైన సర్పంచ్ ముదసాని పారిజాత సురేష్ మాట్లాడుతూ.. విద్యా ర్థులు శాస్త్రీయ వైఖరి అలవాటు చేసుకోవాలని శాస్త్ర సాంకేతిక రంగంలో దేశ పురోభివృద్ధికి విద్యార్థులు తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సదయ్య, తఖీ పాషా, ముఖేష్, , పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలి

### అక్షరద స్కూల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**నర్సంపేట, (జనంసాక్షి):** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని అవగాహన చేసుకుని సివి రామన్ స్ఫూర్తిగా తీసుకొని సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని బాలాజీ విద్యా సంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షర ద స్కూల్లో నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం ఘనంగా జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ట్రెజరర్ డాక్టర్ ఏ.వనజ , సెక్రెటరి డాక్టర్ జి. రాజేశ్వర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యాసంస్థల సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ 1828 ఫిబ్రవరి 28న రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న భారతదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. తన ఆవిష్కరణకు గాను సివి రామన్ కు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని అన్నారు. విద్యార్థులు సివి రామను ఆదర్శంగా తీసుకొని సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండి. శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి పెంపొందిం చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వివిధ రకాల సైన్సు సంబంధించిన అంశాలను చార్ట్ , ఎక్సిబిట్స్ రూపంలో ప్రదర్శిం చారు. ముఖ్యంగా జీర్ణక్రియ వ్యవస్థ, అడవుల నరికివేత, వాతావరణ కాలుష్యం, ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలు, వాతావరణ కాలుష్య నివారణ వంటి పలు ప్రాజెక్టులపై తదితర అంశాలపై వివరించిన తీరు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం వారు విద్యార్థులు ప్రదర్శించిన సేంద్రి య వ్యవసాయం, రోబో, రాకెట్. విత్తన అంకు రోత్పత్తి , వివిధ రకాల ప్రాజెక్టుల ఎక్సిబిట్లను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. జ్యోతి మేడమ్ . అక్షరద స్కూల్ ప్రిన్సిపాల్ జి.భవాని , డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామ్ రాజ్ గారు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా సైన్స్ దినోత్స వేడుకలు

- సైన్స్ డే ఆకారంలో కస్తూర్బా విద్యార్థులు
- 2026 సైన్స్ థీం మహిళల విక్షిత్ భారత్
- అలరించిన విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిట్లు




**పాలకుర్తి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రగతి విద్యా నిలయం తోపాటు కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వరరావు. కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ నవీన లు మాట్లాడుతూ1928లో సర్ సివి రామన్ :రామన్ ఎఫెక్ట్: ను కనుగొన్నందుకు గుర్తుగా భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారని , ఈ ఆవిష్కరణ అతనికి నోబెల్ బహుమతిని సంపాదించిపెట్టిందని మరియు స్పెక్ట్రోస్కోపీని గణనీయంగా అభివృద్ధి చేసిందని అన్నారు.2026 జాతీయ సైన్స్ దినోత్స వం యొక్క థీమ్ సైన్స్‌లో మహిళలు విక్షిత్ భారత్‌ను ఉత్ప్రేరక పరుస్తున్నా రు.1987లో మొదటి జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరుపు కున్నామని గుర్తుచేశారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాలలో పిఈటి సుధారాణి ఆధ్వర్యంలో విద్యార్థులు సైన్స్ డే ఆకారంలో ప్రదర్శన నిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన

### దినోత్సవ వేడుకలు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని రుద్ర గూడెం గ్రామ శివారు కాకతీయ బ్రిలియంట్ స్టార్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు బోధన చేసి ఉపాధ్యాయుల ప్రశంసలను అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కమలాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థు ల్లో క్రమశిక్షణ, బాధ్యత యుతమైన ప్రవర్తన, నాయకత్వ లక్షణా లను పెంపొందించుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగా నో ఉపయోగపడతాయని తెలిపారు. ఉత్తమ బోధన చేసిన విద్యా ర్థులకు పాఠశాల డైరెక్టర్లు రామారావు, రాజిరెడ్డి బహుమ తును అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు గాదే రణధీర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు చదువుల్లో ముందంజలో ఉండాలి

### తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ




**చెన్నారావుపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** విద్యార్థులు చదువులో ముందంజలో ఉండాలని తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ అన్నారు. శనివారం మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్లో స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని సూచించారు. అనంతరం విద్య, సమాజంలో నడుచుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, గిర్దావర్ మహమ్మద్ రషీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా విద్యా కమిషనర్ రిపోర్ట్

## తీవ్రంగా ఖండిస్తున్న పిఆర్టియూ తెలంగాణ అదిలాబాద్ జిల్లా శాఖ



**నెరడిగొండ ఫిబ్రవరి28(జనంసాక్షి):**పిఆర్టియూ తెలంగాణ అదిలాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు ఆడే నూర్ సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్ శనివారం రోజున వారు మాట్లాడుతూ భవిష్యత్ పౌరులను, సమాజ నిర్మాణము తీర్చిదిద్దుటలో కీలకపాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులు దేశానికే నిర్మాతలు.గౌరవనీయమైన వేతనం అనేది
దేశ భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిది,మెరికల లాంటి మానవ వనరులను తయారు చేయుటలో ఉపాధ్యాయ వృత్తి క్రియాశీలకమైనది.అన్యోన్యమైనదని,వేతనాలు ద్రవ్యోల్బణం మీద ఆధారపడి ఉంటాయి. ఆకునూరి మురళి విద్యా కమిషన్ నివేదిక రాష్ట్ర విద్యా ప్రగతికి నూతనంగా,నవ్యంగా నిర్దేశించేలా ఉండాలి అని పేర్కొంటూ విద్య కమిషన్ నివేదిక లోని ఉపాధ్యాయుల వేతనం, నూతన నియామకాలు పలు అంశాలను తీవ్రంగా ఆక్షేపిస్తున్నట్లుఖండింస్తున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్ మాట్లాడుతూ "తెలంగాణ విద్యా విధానం- 2026 "నివేదికలో విద్యా కమిషన్ తమ పరిది దాటి ఉపాధ్యాయుల వేతనాల గురించి ,ప్రమోషన్ల గురించి, నియామకాల గురించి మాట్లాడటనీఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని భంగంపరిచే విధంగా ఉందని అసహనాన్ని తెలుపుతూ,మదింపు అనేది విద్యా గణాంకాల ఆధారంగా చేయడం వల్ల
విద్యారంగంలోఅనారోగ్యకరమైనపోటీ పరిస్థితులునెలకొంటాయని,ఈ విధమైన పనితీరు వద్దనిప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు నలుగురు ఉపాధ్యాయులు ఉండాలని ,డిజిటల్ విద్య ,ఆర్టిఫిషల్ లర్నింగ్ విద్య, పాఠశాలలో మౌలిక వసతులు,వృత్తి విద్య,క్రీడా విద్య మొదలైన వాటిని మేలవింపుతో విద్య వ్యవస్థను నిర్మిస్తూ విద్యార్థి సమగ్ర వికాసాభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యా విధానం నివేదిక ఉండాలని పేర్కొన్నారు.రాబోయే సంవత్సరాల్లో చేపట్టబోయే నియామకాలు కాంట్రాక్ట్ పద్ధతిని తీసుకురావడం,
అప్రెంటిషిప్ విధానం కొనసాగించడం ,రెగ్యులర్ నియమకాలు వద్దని చెప్పడంఈ విషయాలు అటు నిరుద్యోగులను,ఇటు ఉపాధ్యాయులనుఅవమానించేలా ఉన్నాయని పేర్కొంటూ ఈ నివేదికలోని కొన్ని అంశాలను చాలా తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెంటనే ఆ నివేదిక పలుమార్పులతో విద్యారంగ నిపుణుల సూచనలు తీసుకొని ముందుకు సాగాలని పిఆర్టియూ తెలంగాణ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పదవి విరమణ సందర్భంగా ఏఆర్ ఎస్ఐకు ఘన సన్మానం




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్.**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి):కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్ పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ కు శాలువా కప్పి సత్కరించారు. పోలీస్ కు ఆపరేటివ్ సొసైటీ కి సంబంధించిన పొదుపు రూపాయలు 157146 విలువ గల చెక్ ను అందించారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ విధినిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో సేవలందించి శాఖకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ఎస్పీ ఆయన సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ లో శ్రీనివాస్ పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. శ్రీనివాస్ 1989 సంవత్సరంలో కానిస్టేబుల్ పోలీస్ శాఖలో చేరి నిరంతర కృషి,అంకితభావంతో విధులు నిర్వహిస్తూ 2016 లో హెడ్ కానిస్టేబుల్, 2021 లో ఏ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. గతంలో పోలీస్ షీ టీం ఇన్చా ర్జిగా, తదితర విభాగాల్లో పనిచేశారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో సేవలు అందించి, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో సహచా రులకు ఆదర్శంగా నిలిచారని ఎస్పీ తెలిపారు. పదవి విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖ సంతో షాలతో జీవించాలని జిల్లా ఎస్పీ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ అడ్మిన్ వామనమూర్తి, ఆర్ ఐ స్పెషల్ పార్టీ శ్రీనివాస్, ఏ ఆర్ ఐ హోంగార్డ్స్ విద్యాసాగర్, జిల్లా పోలీస్ సంఘం ఉపాధ్య క్షులు స్వామి,ఏ సూపరిండెంట్ ఖాళీముద్దీన్, బి సూపరిం డెంట్ రవికుమార్, పోలీస్ కో-ఆపరేటివ్ ఇన్చార్జ్ జాఫర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యమే మహాబలం



## మున్నూరు కాపు తాలూకా అధ్యక్షులు రోల్ల రమేష్

ముధోల్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి) మున్నూరు కాపులు ఐకమ త్యంతో ఏదైనా సాధించచ్చని తాలూకా మున్నూరు కాపు అధ్యక్షులు రోళ్ళ రమేష్ అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని జిఎం గార్డెన్ లో ఇటీవలే నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ సర్పంచ్లు, భైంసా,నిర్మల్,కొండల్ వాడి(మహారాష్ట్ర) మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లను ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. రాజకీయాల్లో మున్నూరు కాపులు మరింత ముందడుగువేయా లన్నారు.కాపుల్లో ఎన్ని విభేదాలున్నా పక్కనపెట్టి ఐక్యతతో ముందుకు వచ్చి కలిసి పనిచేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో ముఖ్య పదవులను మున్నూరు కాపులు కైవసం చేసుకోవాలని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచ్ లు కుల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. దీంతోపాటు బాసరలో మున్నూరు కాపు సంఘ భవనానికి నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, భైంసా,కొండల్ వాడి మున్సిపల్ చైర్మన్ లు అప్పల గణేష్ చక్రవర్తి, తుమోల్ల దత్తు, కోట్ల గజానంద్, నిజామాబాద్ కార్పొరేటర్ బొబ్బిలి వేణు, కౌన్సిలర్లు దిలీప్ చింతపండు మహేష్ నిమ్మ ప్రవీణ్,రాజు, నక్కల హరీష్, మున్నూరు కాపు కార్యదర్శి గాలి రవి, కోశాధికారి సిద్ధం, వివేకానంద, సలహాదారులు పిప్పెర కృష్ణ,నాల నర్సయ్య,ముధోల్ మున్నూరు కాపు అధ్యక్షులు భాస్కరోళ్ల లవన్, మండల అధ్యక్షులు గడ్డం సుభాష్ తో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు

# వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ధ్రువపత్రాల పంపిణీ



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల కోసం నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం సాయి నగర్ రైతు వేదికలో విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా ఎంపీఓ నాగరాజ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, పారిశుధ్యం,ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై వార్డు సభ్యులకు పలు సూచనలు చేశారు. గ్రామాల అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.శిక్షణ పూర్తి చేసుకున్న కొప్పూరు గ్రామ వార్డు సభ్యులకు ఎంపీఓ నాగరాజ్ ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి రత్నకుమారి, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సైన్స్ రేపటి టెక్నాలజీ

## జెడ్పీ హెచ్ఎస్ లక్ష్మీదేవిపేట పాఠశాలలో సైన్స్ సంబురాలు



**ములుగు/వెంకటాపూర్,ఫిబ్రవరి28(జనం సాక్షి):**ఫిబ్రవరి 28 సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ను ఆవిష్కరించిన రోజు ఈరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీదేవిపేట లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమం లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా వారు తయారు చేసినవి ప్రదర్శనగా పెట్టి వివరించడమైనది.తరువాత జరిగిన సమావేశంలో రామన్ ఆవిష్కరణలపై తరగతి వారిగా విద్యార్థులు మాట్లాడారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అనేది మన జీవితంతో ముడిపడి ఉంది.నేటి సైన్స్ రేపటి టెక్నాలజీ కాబట్టి పరిశీలన,ఆలోచన,ఆవిష్కరణ కోణంలో విద్యార్థులు వారి చదువు కొనసాగించాలి. అభివృద్ధి ఆవిష్కరణలు మానవ మనుగడను దృష్టిలో పెట్టుకొని జరుగాలి. హాని కల్గించే విధంగా ఉండకూడదు.సైన్స్ ప్రయోగాలు, టెక్నాలజీ అనేది ప్రకృతిని మరియు సర్వ జీవరాశులను కాపాడే విధంగా ఉండాలని మూఢనమ్మకాలను నమ్మకూడదని అనుభవాలను జోడించి ఉదాహరణల ద్వారా వివరించారు. సమాజాన్ని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలియజేశారు.ఉపాధ్యాయులు సూత్రాల రవి,పద్మావతి, శ్రీనివాస్, రామకృష్ణ, కొండ్లె కృష్ణమూర్తి,దీప్తి,స్వర్ణలత,సలేంద్రం, సాంబయ్య పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలి



**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పది పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని చీఫ్ ప్లానింగ్ అధికారి చంద్రకళ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్ఫూర్తి ప్రోగ్రాం లైఫ్ స్కిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రకళ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల ప్రీ ఫైనల్ మార్కులను అడిగి తెలుసుకున్నారు. ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని వారికి సూచించారు. నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ ఎగ్జిబిట్స్ లను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. రికార్డులను, పాఠశాల పరిసరాలను, క్లాస్ రూమ్స్, వాష్ రూమ్స్, రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నిర్మల్‌లో జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల స్పోర్ట్స్ మీట్

### 700 మంది క్రీడాకారుల రాష్ట్ర స్థాయికి ప్రతిభావంతుల ఎంపిక



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 28:(జనంసాక్షి)**నిర్మల్ జిల్లాలో జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల స్పోర్ట్స్ మీట్ శనివారం ఘనంగా నిర్వహించారు.. ఈ క్రీడోత్సవం నిర్మల్ పట్టణంలోని వాసవి స్కూల్లోజిల్లా వ్యాప్తంగా ఉన్న 20 పీఎం శ్రీ పాఠశాలల నుంచి సుమారు 700 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించబడగా, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ జిల్లా స్థాయి క్రీడోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ మండల విద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్ల, పేటా అసోసియేషన్ సంఘ అధ్యక్షుడు అంబాజీ, కార్యదర్శి సత్తయ్య, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శులు ఎం. శ్రీనివాస్, వెంకటరమణ పాల్గొన్నారు.అదేవిధంగా పీఎం శ్రీ పాఠశాల జిల్లా ఇన్‌చార్జ్ లింబాద్రి , వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, దేవేందర్, అన్నపూర్ణ, వెన్నెల, సంగీత, రాము, సాగర్, పోశెట్టి తదితరులు కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.

## ఇంక్లైన్ ఉద్యోగులకు ప్రమోషన్ పత్రాల పంపిణీ



**కాశీపేట ఫిబ్రవరి 28 (జనం సాక్షి )**మందమర్రి ఏరియాలోని కాసిపేట 1 ఇంక్లైన్ లో పని చేస్తున్న 07 మంది ఉద్యోగులకు పదోన్నతులు పత్రాలను బుధవారం ఉదయం మేనేజర్ సతీష్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ చేతుల మీద అందచేయడం జరిగింది.ఓవర్ మన్ ఉద్యోగులు 7 గురికి హెడ్ ఓవర్ మన్ గా పదోన్నతులను వారికి యాజమాన్యం అందించింది. పదోన్నతి పత్రాలను మేనేజర్ సతీష్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ దాగం మల్లేష్,రక్షణ అధికారి రవీంద్ర నిఖిల్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్, బుక్య సుమన్,పిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ గార్లు అందించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి మిర్జా గౌస్ జీషాన్,సర్వేయర్ ప్రభాకర్,బన్న లక్ష్మన్ దాస్, ఏఐటియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేందర్,లింగయ్య,రవి,అనిల్,శ్రీనివాస్,రంజిత్ పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో బుర్రకథ కళా ప్రదర్శన



**.( జనం సాక్షి.). ఫిబ్రవరి 28 గోవిందరావుపేట** మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామంలోని అంగన్వాడీ వన్ సెంటర్లో శనివారం ఈసీసీ డే సందర్భంగా బుర్రకథ కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సిహెచ్ దీప మాట్లాడుతూ ఈ సి సి ఈ డే సందర్భంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ప్రీ స్కూల్ యాక్టివిటీస్ పిల్లలు తల్లిదండ్రులతో చేయించడమైనది అన్నారు. అదేవిధంగా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రత్యేక ఆకర్షణగా ఈరోజు ప్రదర్శించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన కళాకారుడు తండ ముత్తయ్య బుర్రకథ ఒగ్గు కథ గొల్ల కథ డోలు తబలా వాయిద్యాల మధ్య కళ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు స్వప్న పద్మ జోష్ణ దీపిక తదితరులు పాల్గొన్నారు.

## డఫోడిల్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

### విద్యార్థులను భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

### డఫోడిల్స్ పాఠశాల చెర్మన్ చింతల నరేందర్



**నర్సంపేట ఫిబ్రవరి 28 ( జనం సాక్షి)**నర్సంపేట పట్టణంలోని డఫోడిల్స్ పాఠశాలలోని శాస్త్రవేత్తలకు పునాది వేస్తూ శాస్త్ర విజ్ఞానానికి మార్గదర్శకంగా నిలుస్తోందని పాఠశాల చైర్మన్ చింతల నరేందర్ అన్నారు.శనివారం నర్సంపేటలోని డఫోడిల్స్ సి బి ఎస్ ఈ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, సైన్స్ ప్రాజెక్టులు, ప్రయోగాత్మక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక శక్తి, ఆరోగ్యం, సాంకేతికత తదితర అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా పాఠశాల చెర్మన్ నరేందర్ మాట్లాడుతూ...సైన్స్ అంటే కేవలం పుస్తకాల్లోని పాఠాలు కాదు. మన చుట్టూ ఉన్న ప్రతి ప్రశ్నకు సమాధానం వెతకడమే నిజమైన శాస్త్రం. ఎందుకు? ఎలా? అనే ప్రశ్నలే మానవ అభివృద్ధికి మూలం. అగ్ని ఆవిష్కరణ నుంచి అంతరిక్ష ప్రయాణాల వరకు మనిషిని ముందుకు నడిపించిన శక్తి శాస్త్ర విజ్ఞానమే అని వైద్యం, వ్యవసాయం, సమాచార సాంకేతికత, అంతరిక్ష పరిశోధనలు, పర్యావరణ పరిరక్షణ ప్రతి రంగం శాస్త్రంపై ఆధారపడే ముందుకు సాగుతోంది. శాస్త్రాన్ని అర్థం చేసుకున్న విద్యార్థులే రేపటి సమస్యలకు పరిష్కారాలు చూపగలరు అని విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ కేవలం మార్కుల కోసం కాకుండా, జ్ఞానం కోసం చదవాలి. ప్రయోగశాలల్లో చేసే చిన్న ప్రయోగమే రేపటి గొప్ప ఆవిష్కరణకు పునాది కావచ్చు. తప్పులు చేయడం భయపడవద్దు, ఎందుకంటే ప్రతి తప్పు ఒక కొత్త నేర్పు" అని సూచించారు.రామన్ వంటి శాస్త్రవేత్తలు మనకు ఒక విషయం నేర్పారు పరిశోధనకు పెద్ద ప్రయోగశాలలు అవసరం లేదు, పెద్ద ఆలోచనలు అవసరం. అదే స్ఫూర్తిని విద్యార్థుల్లో నాటడమే జాతీయ సైన్స్ డే యొక్క అసలు ఉద్దేశం అని అన్నారు.డఫోడిల్స్ పాఠశాలలో శాస్త్ర విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తూ మా పాఠశాలలో విద్యార్థులు ప్రశ్నించే స్వేచ్ఛ కలిగి ఉంటారు. సైన్స్ ప్రాజెక్టులు, వర్కింగ్ మోడల్స్, పరిశోధనాత్మక అభ్యాసం ద్వారా వారిని భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్, డీన్ ఇందుమతి, ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రీటా, హెచ్.ఆర్.డి విజయలక్ష్మి, శశికళ సైన్స్ టీచర్స్ సాయికిరణ్‌శృతి,ప్రవీణ్,వేణు,అనూష,స్రవంతిచంద్ర,లహరి,నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు 'స్ఫూర్తి' కార్యక్రమం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి):**విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా 'స్ఫూర్తి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు.శనివారం గీసుగొండ మండలం ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు వంచనగిరి కేజీబీవీలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, వారు భవిష్యత్తులో సాధించాలనుకుంటున్న లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని సూచించారు.విద్యార్థులు భయాన్ని జయిస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించగలరని, ఆత్మస్థైర్యం పెంపొందించడమే స్ఫూర్తి కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు.పరీక్షల నేపథ్యంలో, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థుల్లో ఉన్న భయాందోళనలు తొలగించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు.మానసిక దృఢత్వాన్ని పెంపొందించే రెండు లఘు చిత్రాలను విద్యార్థులతో కలిసి వీక్షించి, అందులోని సందేశాలను చర్చించారు. యునిసెఫ్, యునెస్కో, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన జీవన నైపుణ్యాల అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు.జిల్లాలోని 99 ప్రభుత్వ మరియు రెసిడెన్షియల్ పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, నిపుణుల సహకారంతో విద్యార్థులకు పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లు, ఒత్తిడిని ఎదుర్కొనే విధానం, సామర్థ్యాల వికాసంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి కూడా సమానంగా అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన పథకం, తరగతి గదులు, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీందర్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్టర్

### కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నిధికాపత్

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28(జనంసాక్షి):**ముందస్తు అనుమతి లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు,ర్యాలీలు నిషేధం అని తెలిపిన ఆసిఫాబాద్ ఎస్పి. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ నిబంధనలు వర్తిస్తాయి అని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. కొమరం భీమ్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృశ్య ప్రశాంత వాతావరణ పరిస్థితులను మరింత సవ్యంగా కొనసాగించడానికి ఫిబ్రవరి 28వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు జిల్లా అంతట 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నీతిక కాంత్ ప్రకటనలో తెలిపారు. 30 పోలీస్ ఆక్ట్ 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డీఎస్పీ,ఏఎస్పి లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు,తదితర ప్రజలు భూమికూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.

నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసిగొలిపే ఎటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జన జీవనానికి ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమావేశాలు జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధం అని అన్నారు. చట్టపరమైన జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ 1861 ప్రకారం శిక్ష అర్హులు అవుతారని సూచించారు. నిషేధం లో ఉన్న



నిబంధనలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు. ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు. 30 పోలీస్ అమలులో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు
# టోల్ ఫ్రీ సేవలు మరింత విస్తృతం

- ప్రజలకు 24/7 అందుబాటులో టోల్ ఫ్రీ నంబర్ 1912...
- సాంకేతికతతో సత్వర ఫిర్యాదుల పరిష్కారం...

**ములుగు బ్యూరో,ఫిబ్రవరి28(జనం సాక్షి):** టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తరించినట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ.ఆనందం తెలిపారు.సంస్థ పరిధిలోని 17 సర్కిళ్ల విద్యుత్ వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతికతను అనుసంధానం చేసి, అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా టోల్ ఫ్రీ సేవలను మరింత పటిష్టపరిచామని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 1912 అని వెల్లడించారు.కొత్తగా వచ్చే ప్రతి ట్రాన్స్ఫార్మర్ పై 1912 ముంద్రించి ఉంటుందని చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ ఫెయిల్యూర్లు,విద్యుత్ సరఫరా అంతరాయాలు,బిల్లుల్లో ఉన్న హెచ్చుతగ్గులు,ఫ్యూజ్ ఆఫ్ కాల్స్,విద్యుత్ మీటర్ల మార్పు, కొత్త సర్వీసుల మంజూరు, పేరు మార్పు, కేటగిరీ మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యల పరిష్కారానికి వినియోగదారులు 1912ను సంప్రదించి సేవలు పొందవచ్చని సూచించారు. వినియోగదారుడు 1912కు ఫోన్ చేసిన వెంటనే ఫిర్యాదు నమోదు చేయబడుతుంది.నమోదు వివరాలు సంబంధిత అధికారికి తక్షణమే పంపబడతాయి. అదే సమయంలో ఫిర్యాదు దారునికి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారాన్ని అందజేస్తారు.సంబంధిత అధికారి ఫిర్యాదును పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. 1912పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నతస్థాయి అధికారులు నిరంతరం సమీక్షిస్తారని పేర్కొన్నారు.నిరంతర సమీక్షల ద్వారా ఫిర్యాదుల త్వరిత పరిష్కారం సాధ్యమవుతుందని, వినియోగదారుల అభిప్రాయాలను కూడా సేకరిస్తూ సేవల మెరుగుదలపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబర్ 1912 ఎంతో దోహదపడుతుందని వివరించారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా కొంత ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటికీ, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందుకు తీసుకెళు తున్నామని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్పకాలంలోనే అనేక ప్రజా ప్రయోజనకర కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందని ఆయన అన్నారు. పేద కుటుంబాలకు అండగా నిలిచి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికీ చేరువ కావడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో కూడా పాల్గొని వార్డు సభ్యులకు తగు సూచనలు సలహాలు కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మోడల్ రాకెట్ ప్రయోగం వరంగల్‌కు గర్వకారణం

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ మరియు ప్రొఫెసర్లు మొదటి రోజు నుంచే పూర్తి మద్దతు అందిస్తున్నారని తెలిపారు. అందరి దూరదృష్టి, సమన్వయంతోనే ఈ 10 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగామని అన్నారు.ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, సామాజికవేత్త ఇవి శ్రీనివాసరావు, ఏటిడిఆర్ఎల్ బృందం,ఈ కార్యక్రమంలో కూడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, సామాజికవేత్త ఇవి శ్రీనివాసరావు, ఏటిడిఆర్ఎల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు. నగరవాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు డాన్‌కు ఎక్సైజ్ శాఖ సలాం?

పొడుస్తున్నారు. లాటరీ పద్ధతిలో అనుభవం లేని వ్యక్తులకు వైన్ షాపులు దక్కడంతో వారికి కొంతమేర నగదును చెల్లించి వారి పేరిట మద్యం వ్యాపారంలో సిద్ధహస్తులైన తూర్పు డాన్ తెర వెనుక నుండి ఈ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ దందాను అడ్డుకోవల్సిన సంబందించిన ఎక్సైజ్ శాఖ అధికారులు తూర్పు డాన్ కు సలాం కొడుతుండడంతో బెల్టు బాదుడుకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## బిజెపిలోకి చేరికలు

**నల్లబెల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీని వీడి బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో శనివారం బిజెపిలో 9చేరారు. ఈ సందర్భంగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గుర్రపు నరేష్, వల్లే పర్వతాలు, ములుక రాజేష్, శివ, అనిల్ పాల్గొన్నారు.

## పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

**సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** హనుమకొండ పేదలు ఇండ్ల స్థలాల కోసం ఇంకెన్నాళ్లు నిరీక్షించాలని, పేదలు వేసుకున్న ఇండ్లకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు.శనివారం హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి లతో కలిసి సందర్శించారు. అనంతరం కాలనీ వాసుల సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు అవుతున్న ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు మాదసి కల్యాణ్, గాదె రాజన్న, గాదె మొగిలి, కట్కూరి కృష్ణ, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, గుడికందుల శివ, మామునూరి దామోదర్, మాలోత్ మంగ, కోల్గూరి రాధిక, టి. మమత, వందలాది ఇండ్ల వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలి

**డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వరికెల..**




**హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు శనివారం హనుమకొండ జిల్లా డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందిఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రకటించిన రైతు భరోసా పథకం నిధులు ఇప్పటివరకు విడుదల కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట కాలం ప్రారంభమై ఇప్పటికే గణనీయమైన సమయం గడిచినా పెట్టుబడి సాయం అందక రైతులు అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు కొనుగోలు చేయడానికి రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అవసరమని, ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు కోదాటి మాధవరావు పాల్గొన్నారు.

## మహమ్మద్ రంజాన్ భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు నివాళి



**వర్ధన్నపేట్, ఫిబ్రవరి 28 ( జనం సాక్షి) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం పరిధిలోని కట్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అక్బర్ తండ్రి మహమ్మద్ రంజాన్ అనారోగ్యంతో మరణించారు. వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యం చట్టరీత్యా నేరం

**ఏడిఈ సుందర కుమార్**



చిట్యాల, ఫిబ్రవరి 28( జనం సాక్షి ):మండల కేంద్రంలోని వరికోలపల్లి, కుమారపల్లి గ్రామలలో ఏ ఈ చంద్రశేఖర్ ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఏడిఈ సుందర కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఏడీఈ సుందర్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ వైర్ల నుంచి పొలాలకు,జంతువుల వేటకు ఫ్యాన్సింగ్ కు కరెంటు పెట్టడం వలన,కరెంటు లైన్ అంతరాయం లు ఏర్పడుతున్నాయి, దీని వలన విద్యుత్ వినియిగాదారులకు రాత్రి సమయం లో అంతరాయం ఏర్పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.కనుక ఎవరైతే ఇలాంటి పనులకు పాల్పడితే చట్ట రిత్య తగు చర్యలు తీసుకొనబడను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ాాజు చంద్ర శేఖర్,సర్పంచ్ పి.పుష్పలత ,ఉపసర్పంచ్ బి.సుధాకర్ ,పోలీస్ ఎజ చంద్రమౌళి,రైతు లు, ప్రభాకర్,రమేష్,సర్వేషం మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలని అర్ధనగ్న ప్రదర్శన

- **ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్...**



**కడెం, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** కడెం మండలంలోనీ ప్రతి గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు గత మూడు నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో వీణూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటు నర్సయ్యకు ముఖ్యులతోటి ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ శనివారం రోజున వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలు వెంటనే ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందుట అర్ధనగ్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సునారికారి రాజేష్ మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ లో సఫాయి కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం తలపించి పనిచేస్తున్న వారికి గత మూడు నెలల నుండి జీతాలు సకాలంలో రాకపోవడం వలన కుటుంబాన్ని పోషించడానికి కార్మికులకు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని,మరియు ఎన్నికల్లో విధులు నిర్వహించిన కార్మికులకు ఆరోజు వేతనం ఇప్పటికీ ఇవ్వలేదని ఆ వేతనాలు కూడా విడుదల చేయాలన్నారు. అలాగే పని ప్రదేశంలో వారికి సెక్యూరిటీగా డ్రెస్ కోడ్ పనిముట్లు సబ్బులు, చేతులకు బ్లౌజులు, మెడిసిన్ శానిటేషన్ తదితర సౌకర్యాలు కల్పించాలనీ, 2026 అక్టోబర్16 తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం కనీసం 26000 ఇవ్వాలి అన్నారు.జీవో నెంబర్ 60 అమలు చేస్తూ, పిఎఫ్ ,ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, నేరుగా జిపి వర్కర్లకు వారి వేతనం వారి అకౌంట్లోనే జమ చేయాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల భవిష్యత్తులో దశలవారీగా కార్యక్రమాలు చేస్తామని ఉన్నత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు మండల అధ్యక్షుడు గొర్రె నరేష్ ,మిరియాల మహేష్, ప్రధాన కార్యదర్శి శనిగారపు రాజన్న, సహాయ కార్యదర్శి మాగి గణపతి,రమేష్, మొగిలి ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి



**తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా**

**చిట్యాల, ఫిబ్రవరి 28( జనం సాక్షి):** విద్యార్థులు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని చిట్యాల తహసిల్దార్ షేక్ ఇమామ్ బాబా కోరారు. శనివారం మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఇమామ్ బాబా, సర్పంచి తొటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు పాల్గొన్నారు.అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు సైన్స్ పైన అవగాహన కలిగి ఉండాలని మూఢనమ్మకాలు నమ్మవద్దని మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని కలలు కనీ వాటిని సహకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మైదశీ శ్రావ్య శ్రీకాంత్ , పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్, పేరెంట్స్, ఉపాధ్యాయలు , విద్యార్థులు, పాల్గొన్నారు.



## విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథంపై దృష్టి సారించాలి

**సిఐ అజయ్ కుమార్**

**ఖానాపూర్ ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నట్లైతే జీవితంలో పురోగతి సాధ్యమవుతుందని సిఐ అజయ్ కుమార్ అన్నారు. శనివారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో నేషనల్ సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతానికి గుర్తుగా ఈ సైన్స్ డే ను జరుపుకుంటామని, విద్యార్థులు మూస పద్ధతిలో కాకుండా నూతన ఆవిష్కరణల దిశగా కృషి చేయాలని అన్నారు. సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ఆలోచింపజేసే విధంగా తయారు చేశారని ప్రశంసించారు. విద్యార్థులు తయారుచేసిన వంటకాలను రుచి చూసి మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాహుల్ గైక్వాడ్, పాఠశాల సిబ్బంది, మస్కాపూర్ వి.డి.సి. సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో మెరుగైన విద్య నాణ్యమైన పౌష్టికాహారం

- **మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్**



**మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్ళ పల్లి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం లభిస్తుందని మొగుళ్ళపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో. ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (జుజజజు) డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ పాల్గొని మాట్లాడుతూ. అంగన్వాడి కేంద్రంలో మెరుగైన విద్యుతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం పిల్లలకు అందించడం జరుగుతుందని ప్రభుత్వం బాలింతలకు, గర్భిణి స్త్రీలతో పాటు మూడేళ్ల చిన్నారులకు. పౌష్టికాహారం అందించడం జరుగుతుందని తల్లిదండ్రుల ప్రమేయంతో తమ పిల్లల అభివృద్ధి పురోగతి గురించి చర్చించడానికి ప్రారంభ విద్య ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి అంగన్వాడి కేంద్రం చక్కటి వేదికని అన్నారు. విద్యార్థులకు ఆట పాట కథ పూర్వ గణిత భావన సృజనాత్మక శాస్త్రీయ పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని ఆటపాటలతో అందించిన విద్య వల్ల పిల్లలు శారిరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సెంటర్ – 1టీచర్ బి. అనిత, మొగుళ్ళపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు, వార్డు మెంబర్లు. గుడిమల్ల జయసుధ రమేష్, అర్షం మహేష్, అంగన్వాడి టీచర్, బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## పర్వతగిరి జెడ్ పి హెచ్ ఎస్ లో ఘనంగా సైన్స్ డే సంబరాలు


**పర్వతగిరి ఫిబ్రవరి 28 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్క రించుకొని పాఠశాల విద్యార్థులు భౌతిక ,రసాయనిక, జీవశాస్త్ర సంబంధించిన దాదాపు 30 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఏ బిక్షపతి విచ్చేసి ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మూఢనమ్మకాలను వదిలి పెట్టాలని విద్యార్థులను కోరారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ ఉన్నతమైన జీవితానికి శాస్త్రీయ దృక్పథం మూలాధారమని, సివి రామన్ లాంటి భౌతిక శాస్త్రవేత్తలు లభించడం మన భారతదేశ అదృష్టం అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ బొమ్మలతో రంగోలి కార్యక్రమాన్ని, మూఢనమ్మకాలపై నాటికలను, సైన్స్ గొప్పతనాన్ని తెలిపే నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మార్గదర్శకులుగా సైన్స్ ఉపాధ్యాయులు నీ మనోహర్ డి రవికుమార్ కే మౌనిక జి ప్రశాంత్ వ్యవహరించగా ఉపాధ్యాయులు వీ పరశురాములు కే శ్రీధర్, టీ శాంతి కిరణ్ రాధాకృష్ణకుమారి, పి అనిల్ కుమార్, ఎస్ వెంకన్న ,బి తిరుపతి రమేష్ బాబు ఏ తిరుమల ఎం శ్వేత, ఏం సరిత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవన విధానాన్ని మార్చేసిన సైన్స్

- **అప్పలరావుపేట హైస్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు**

**నెక్కొండ, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** నేటి ఆధునిక ప్రపంచంలో శాస్త్ర విజ్ఞానం మానవ జీవన విధానాన్ని సమూలంగా మార్చేసిందని నెక్కొండ మండలం అప్పలరావుపేట జెడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొండపర్తి రవీందర్ అన్నారు. నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, బయో సైన్స్ ఉపాధ్యాయురాలు మిట్టపల్లి గీత ఆధ్వర్యంలో ఉదయం విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్, మధ్యాహ్నం సైన్స్ క్విజ్, సైన్స్ రంగవల్లుల పోటీ, ప్రయోగ ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించారు. నోబెల్ బహుమతి గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు రవీందర్, సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్ , రవీంద్రనాథ్,గీత ,యాకయ్య, భూలక్ష్మి ,వెంకట్రాజం దయాకర్ ,రమేష్ ,సునీత పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ



**మంచిర్యాల ప్రతినిధి , ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** మంచిర్యాల రాజస్వ మండల అధికారి (ఆర్డీవో) గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా విధులు నిర్వహిస్తున్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడుతాం

- **కౌన్సిలర్ ఒడిసెల విజయలక్ష్మి**



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి28 (జనంసాక్షి) :** పట్టణంలోని 24వ వార్డులో వేసవి కాలంలో త్రాగునీటి కొరత రాకుండా సమగ్ర చర్యలు చేపడతామని వార్డు కౌన్సిలర్ ఒడిసెల విజయలక్ష్మి, అర్జున్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా శనివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, త్రాగునీటి సరఫరా అంతరాయం కలగకుండా మున్సిపల్ నల్లాలను మరమ్మతులు చేసి బిగింపులు చేయిస్తామని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అలాగే వేసవి కాలంలో అంటురోగాలు వ్యాప్తి చెందకుండా మురికి కాలువలను శుభ్రపరచించి పారిశుధ్యాన్ని మెరుగు పరుస్తామని పేర్కొన్నారు. బస్తీ బస్తీకి తిరుగుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండి సేవలందిస్తామని కౌన్సిలర్ తెలిపారు.

## శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల్లో పెంపొందించాలి..

**మండల విద్యాధికారి యాదగిరి**



**కేసముద్రం,ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల్లో పెంపొందితేనే దేశం అభివృద్ధి పథంలో వేగంగా పయనిస్తుందని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో జాతీయ సైన్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణం విద్యార్థుల శాస్త్రీయ ఆవిష్కరణలతో కళకళలాడింది.ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి భారత ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్,మాజీ రాష్ట్రపతి,శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు రూపొందించిన సుమారు 300 ఎగ్జిబిట్లను ఆయన పరిశీలించారు.పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి మరియు సృజనాత్మకత పెంపొందించేందుకు పాఠశాల ఎప్పటికప్పుడు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోంద న్నారు..శాస్త్రవేత్తల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.